**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.24-03-2018.**

# టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో స్ట్రీట్‌వాక్

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో శాంతి భద్రతలను పరిరక్షణ మరియు వివిధ దొంగతనాల నివారణ చర్యలో భాగంగా, చెడునడత కలిగిన వ్యక్తులు, సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, సామాన్య ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురిచేసే వారిపై మరియు వివిధ పోలీస్‌స్టేషన్‌లలో రౌడీషీటర్లు మరియు సస్పెక్ట్ షీటర్లుగా ఉన్న వ్యక్తులకు నగర పోలీస్ కమీషనర్ గారి ఆదేశాలపై టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో స్ట్రీట్ వాక్‌ను నిర్వహించడం జరిగింది.

శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకుని శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా ప్రజల్లో భద్రత భావాన్ని పెంపొందించడం జరుగుతోందని తెలియజేస్తూ ది.24.03.2018వ తేది సాయంత్రం టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి పంజాసెంటర్ నుండి వించ్‌పేట కొండ వరకు పోలీస్ సిబ్బందితో స్ట్రీట్ వాక్‌ను నిర్వహించి **ఆరుగురు రౌడీషీటర్స్‌ను చెక్ చేసి వారియొక్క నడవడికపై ఆరాతీయడం జరిగింది.**

ఈ కార్యక్రమంలో విజయవాడ వెస్ట్‌జోన్ ఏసిపి శ్రీ జి.రామకృష్ణ గారు, టూటౌన్ పోలీస్‌స్టేషన్ ఇనెస్పెక్టర్ శ్రీ మురళీకృష్ణ గారు, ఎస్.ఐలు, 30 మంది క్యూఆర్‌టి మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

--xx--